నవభూమి
www.navabhoomi.in
5 | హైదరాబాద్
సోమవారం
21, జులై,2025

# జావలిన్ త్రోలో సత్తా చాటిన అభ్యాస్ టెక్నో హైస్కూల్ విద్యార్థులు

**మిర్యాలగూడ నవభూమి, జులై 20:-** నల్లగొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ అవుట్డోర్ స్టేడియం నల్గొండ జిల్లా కేంద్రంలో ఆదివారం జిల్లాస్థాయి అండర్ 16, అండర్ 20, అండర్ 14, విభాగాలలో జావలిన్ త్రో పోటీలు నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాల, పట్టణ స్థాయిలోని పాఠశాల క్రీడలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు జిల్లా స్థాయిలో పోటీలలో క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. మిర్యాలగూడ పట్టణంలోని సంతోష్ నగర్ లోని అభ్యాస్ టెక్నో హైస్కూల్ విద్యార్థులు జావలిన్ త్రో లో సత్తా చాటారు. అండర్ 20 విభాగంలో పదో తరగతి టెక్నో విద్యార్థి శశంధర్ కు 33.78 మీటర్స్ తో మొదటి స్థానం పొందగా అండర్ 16 విభాగంలో తొమ్మిదో తరగతి ఒలంపియాడ్ విద్యార్థి ఆర్ మోహన్ 25.76 మీటర్స్ తో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నాడు. అదేవిధంగా అండర్ 14 విభాగంలో 9వ తరగతి టెక్నో విద్యార్థి బాలోజి 20.56 మీటర్స్ లో రెండో స్థానంతో ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా అభ్యాస విద్యాసంస్థల చైర్మన్ వంగాల నిరంజన్ రెడ్డి, డైరెక్టర్ వంగాల పుష్పలత మాట్లాడుతూ జావలిన్ త్రోలో జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు కైవసం చేసుకొని పాఠశాలకు పేరు తీసుకు రావడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయ బృందం అభినందించి సీట్లు తినిపించారు.




## ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరతగతిన పూర్తి చేసుకోవాలి

**చౌటుప్పల్ ఆర్‌డిఓ శేఖర్ రెడ్డి**

**ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తమ ఇళ్ళను త్వరగా నిర్మాణం పనులు పూర్తి చేసుకోవాలి: చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి**




**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జులై 20** పురపాలక కేంద్రంలో శుక్రవారం ఏడో వార్డులోని ఇంద్రమ్మ ఇండ్లనిర్మాణ పనులను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో నిర్మాణానికి కావలసిన ఇసుక, సిమెంట్ ఇనుమును ,ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం అందిస్తున్నారా లేదని ఆయన పరిశీలించారు .లేని పక్షంలో అధికారులు ఎంపిక చేసిన దుకాణదారుడికి ప్రభుత్వం నిర్ణయించిన రేటు ప్రకారం లబ్ధిదారులకు మెటీరియల్ అందించి ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు. పురపాలక వ్యాప్తంగ 190 ఇండ్లు లబ్ధిదారులు ఎంపికగా అందులో 142 లబ్ధిదారుల మార్కింగ్ పూర్తయ్యాయని తెలిపారు. 15 బేస్మెంట్ లెవెల్ నిర్మాణంఇండ్లు పూర్తయ్యాని , ఇద్దరు లబ్ధిదారులకు బేస్మెంట్ లెవెల్ సంబంధించిన పేమెంట్ లక్ష,లక్ష రూపాయలను వారికి అందించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రతి వారానికి సంబంధించిన ఇండ్ల నిర్మాణ ప్రగతిని పూర్తి చేసి అనంతరం సంబంధిత అధికారులు వాటిని బిల్లులు చేసి అందజేస్తారని తర్వాత వారికి బిల్లు అందించే ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆయన తెలిపారు . అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన సంబంధించిన ఏర్పాట్లను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి , ఎంఈఓ ప్రభాకర్, నాయక్ తాసిల్దార్ నాగేశ్వరరావు, ఎమ్మార్వై వెంకట్ రెడ్డి , ప్రిన్సిపల్ రాజారెడ్డి ,సంధ్యారాణి, తదితరులు ఉన్నారు.

## రైతాంగ సమస్యలు పరిష్కరించాలని మంత్రి తుమ్మలకు ఎఐకెఎఫ్ వినతిపత్రం




**మిర్యాలగూడ నవభూమి జూలై 20:-** రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న యూరియా కొరత, పంట రుణాలు, రుణమాఫీ సమస్యలను పరిష్కరించాలని అఖిల భారత రైతు సమాఖ్య (ఎఐకెఎఫ్) రాష్ట్ర ప్రతినిధి బృందం హైదరాబాద్ బంజారాహిల్స్ లో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతిపత్రం సమర్పించారు. ఎఐకెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్, ఎఐకెఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, ఎఐకెఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి, హంసరెడ్డి, ఎఐఎడబ్లుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, పోతుగంటి కాశి, కిరణ్, ఇమ్మానుయేల్ వినతిపత్రం సమర్పించిన వారిలో ఉన్నారు.

## భూభారతి గురించి నేరుగా తాసిల్దారును సంప్రదించాలి



**చేగుంట నవభూమి-** చేగుంట రైతుల భూ సమస్యలు ఏమి ఉన్నా తనను నేరుగా సంప్రదించాలని తహసీల్దార్ శ్రీకాంత్ చెప్పారు. శని వారం తహసీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సులో భాగంగా అర్జిదారులు పైరవీ కారులను, మధ్యవర్తులను, నమ్మి మోసపోవద్దని, నేరుగా రెవెన్యూ అధికారులను సంప్రదించాలన్ని రైతులకు తెలిపారు.

## కావ్వాల్ పోచమ్మకు ఘనంగా బోనాల సమర్పణ

**జన్నారం, నవభూమి :-**మండలంలోని కవ్వాల లో ఇందూర్ పోచమ్మ అమ్మవారికి ఆదివారం ఆగ్రామ మహిళలు ప్రజలు భక్తులు బోనాలు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. వర్షాలు సమృద్ధిగా పడి చెరువుల కుంటల నిండి రైతులకు పంటలు పండించాలని కోరుతూ బోనాలు నైవేద్యం సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పోష గౌడు,కాశీరాం, శేషురావు, సక్రు నాయక్ , మల్లేష్ , లచ్చన్న తదితరులు పాల్గొన్నారు





### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వారి ఇంటి స్థలాలలోనే ఇండ్లు నిర్మించుకునేందుకు

# ప్రభుత్వం అవకాశం కల్పించాలి

- **సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు**

**మిర్యాలగూడ నవభూమి జూలై 20:-** ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసుకునే వారికి వారికున్న ఇంటి స్థలాలలోనే ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించాలని సిపిఐ హబ్ బంటు వెంకటేశ్వర్లు సిపిఐ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం మిర్యాలగూడ సిపిఐ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిడిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం ప్రతిపాదించిన ఇంటి స్థలంలో ఇండ్లు నిర్మాణం చేయాలని ప్రభుత్వ అధికారులు చెప్పటం జరుగుతుంది ఇండ్లు శాంక్షన్ అయిన వారిలో చాలామందికి ఇంటి స్థలం తక్కువ ఉండటం వలన నిర్మాణం చేయలేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు వారి దగ్గర ఉన్న ఇంటి స్థలంలో నిర్మాణాలు 4 ప్రభుత్వ అధికారులు పర్మిషన్ ఇవ్వాలని వారన్నారు గతంలో కీర్తిశేషులు వైయస్ రాజశేఖర్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినప్పుడు వారికున్న స్థలాల్లోని ఇల్లు నిర్మాణం కొరకు పర్మిషన్ ఇచ్చినారని ఇప్పుడు కూడా అదే స్థాయిలో ఆలోచించి కట్టుకునే వాళ్లందరికీ పర్మిషన్ ఇవ్వాలన్నారు. గతంలో ప్రభుత్వం కూడా 90 గజాలు ఇంటి స్థలాలు ఇచ్చిందని దానిని దృష్టిలో పెట్టుకొని ఇప్పుడు ఇండ్ల నిర్మాణం చేసుకునేవారికి వారికున్న ఇంటి స్థలంలో అవకాశం




కల్పించాలని వారు అన్నారు అదేవిధంగా నాగార్జునసాగర్ డ్యాంలోకి 566 అడుగుల నీరు వచ్చినాయని వెంటనే సాగర్ ఎడమ కాలువ ద్వారా సాగునీరు విడుదల చేయాలని వారన్నారు ఎడమ కాలవకు అక్కడక్కడ లైనింగ్ పనులు చేస్తున్నారు, పనులను వెంటనే పూర్తి చేసి సాగునీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శులులు అంజన్నపల్లి రామలింగం, జిల్లా యాదగిరి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సయ్యద్ మహిళా సమాఖ్య నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు దాసర్ల దుర్గమ్మ ఎర్రబోతు పద్మ డిహెచ్పిఎస్ నియోజకవర్గ కార్యదర్శి వల్లంపట్ల వెంకన్న మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి ఎస్కే.షమీం? మధ్యాహ్నం భోజనం జిల్లా కార్యదర్శి బంటు రాజేశ్వరిలు పాల్గొన్నారు.

### స్థానిక సంస్థల ఎన్నికల్లో

# బీజేపీ విజయాన్ని సాధించాలి

**సిరిసిల్ల జిల్లా 20 నవభూమి బ్యూరో** మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు యెండల లక్ష్మీనారాయణ ఎండల లక్ష్మీనారాయణ గ్రామాల్లో అభివృద్ధి పనులకే కాదు, గ్రామీణ ప్రాంతవాసులకు సంక్షేమ పథకాలను అందిస్తున్నది ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వమే. బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో రెడ్డబోయిన గోపి అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిలుగా మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు యెండల లక్ష్మీనారాయణ మరియు వేములవాడ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ చెన్నమనేని వికాస్ రావు హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అనంతవరం సమావేశానికి ఉద్దేశించి వారు మాట్లాడుతూ... ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోటీ చేసేందుకు బిజెపి సిద్ధంగా ఉంది. గ్రామాల్లో అభివృద్ధి పనులకే కాదు, గ్రామీణ ప్రాంతవాసులకు సంక్షేమ పథకాలను అందిస్తున్నది గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వమే. ఇదే అభివృద్ధి మంత్రాన్ని ప్రజలకు వివరిస్తాం, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరేస్తాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి, గ్రామస్థాయి వార్డ్ మెంబర్ నుంచి జిల్లా పరిషత్ చైర్మన్ వరకు బీజేపీ అభ్యర్థులే గెలవాలనీ, కార్యకర్తల బలం ఉన్న పార్టీ బీజేపీదే, వారి కష్టం ఎప్పుడూ మర్చిపోము. భారత ప్రధాని మోడీ సర్కార్ మూడు నెలల రేషన్ బియ్యం ఇచ్చిందని ,రైతులకు బోనస్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ మోసం చేసిందని, దేశంలో మతం పేరుమీద ఓట్లు అడిగిన పార్టీ కాంగ్రెసని అన్నారు. రేవంత్ రెడ్డి కేబినెట్‌లో ఎంత మంది బీసీలు ఉన్నారని ప్రశ్నించారు,కుల గణన ప్రకారం కనీసం 8 మంత్రిత్వ పదవులు కూడా




ఇంకా లేదని, మతపరమైన రిజర్వేషన్లు ఉండకూడదని బీఆర్ అంబేద్కర్ స్పష్టం చేశారు. ఆ రాజ్యాంగాన్ని మేము గౌరవిస్తాం. రాష్ట్రంలో వేలాది గ్రామాలకు అభివృద్ధికి నిధులు మంజూరు చేసింది బిజెపి కేంద్ర ప్రభుత్వమే. గ్రామాల్లోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించండి అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ మ్యాన రాంప్రసాద్ కరీంనగర్ పార్లమెంటు కో కన్వీనర్ దశరథం రెడ్డి మరియు ఆడెపు రవీందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ సిరిసిల్ల మరియు వేములవాడ అసెంబ్లీ కన్వీనర్ మల్లారెడ్డి మరియు మరుత సత్తయ్య స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ పొన్నాల తిరుపతిరెడ్డి మరియు సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ జిల్లా మరియు వివిధ మండలాల అధ్యక్షులు మరియు పధాధికారులు, వివిధ మోర్చా జిల్లా నాయకులు మరియు తాజా మాజీ సర్పంచులు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# చలో గన్‌పార్క్‌ను విజయవంతం చేయండి

- **జిల్లాలోని ఉద్యమకారులంతా తరలిరావాలి**
- **కేవలం ఓట్ల కోసమే ఎన్నికల ముందు హామీలు**
- **గద్దెనెక్కి ఉద్యమకారుల హామీలు మరిచింది**
- **ప్రభుత్వానికి ఉద్యమకారులపై చిత్తశుద్ధి లేదు**






**చేవెళ్ల, జూలై 20, నవభూమి:** ఈ నెల 22న చలో గన్ పార్క్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ యాలాల మహేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈనెల 22న తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం చేపడుతున్న చలో గన్ పార్క్ కార్యక్రమానికి ఉద్యమకారులంతా తరలిరావాలని ఆయన కోరారు. మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలని లేకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం ఉద్యమకారులు చెపుతారని అన్నారు. 18 నెలలు గడుస్తున్నా ఉద్యమకారుల సమస్యలపై ఈ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. కేవలం ఓట్ల కోసమే ఎన్నికల ముందు హామీలు ఇచ్చి గద్దెనెక్కి తీరా ఉద్యమకారుల హక్కులను విస్మరించి ఉద్యమకారులను మోసం చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారులంతా తమ కుటుంబాలను పక్కనపెట్టి ఆర్థికంగా చితికిపోయారని,ఎందరో ఉద్యమ కారులు ఇప్పటికే అనారోగ్యాలతో చనిపోయారని వాళ్ళను ఆదు కోవలసిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందన్నారు. ఉద్యమకారులకు 250గజాల స్థలంతో పాటు ప్రతినెలా 25 వేల పెన్షన్ సౌకర్యాన్ని కల్పించి ఉద్యమకారులకు హెల్త్ ఇన్సూరెన్స్, ఉచిత బస్సు సౌకర్యం కల్పించి వారి సంక్షేమానికి పెద్దపీట వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వరుణుడి కరుణ కొరకు - వన భోజనాల జాతర

- **పిల్లా పాపలతో సహా గ్రామాన్ని ఖాళీ చేసి అడవిలో వంటా వార్పు**

**కాటారం,జూలై 20 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం గ్రామ పంచాయతీ లోని ప్రజలు,రైతులు కుల మత బేధం లేకుండా కులాలకు,మతాలకు అతీతంగా ఆదివారం రోజున పిల్లా పాపలతో గ్రామాన్ని ఖాళీ చేసి అడవిలో వన దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి,అక్కడే వంటా వార్పు చేశారు.వరుణ దేవుని కరుణ కోసం ఇల్లు వదిలి అడవిలో వంటలు చేసుకున్నామని గ్రామస్తులు తెలిపారు. పొలాల వద్ద,వ్యవసాయ భూముల వద్ద,అడవిలో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, దీపారాధన చేసి,నైవేద్యం సమర్పించి,వరుణ దేవుణ్ణి ప్రార్థించారు.వర్షాలు సమృద్ధిగా కురవాలని,కుటుంబ సభ్యులు అందరూ సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఆయు రారోగ్యాలతో ఉండాలని,పంటలు సమృద్ధిగా పండాలని ఆ వరుణ దేవుణ్ణి ప్రార్థించారు. పూర్వీకుల కాలం నుంచి వరుణ దేవుని కటాక్షం కొరకు ఇలా ఒకరోజు వనబోజన సాంప్రదాయం కొనసాగిస్తున్నామని రైతులు పేర్కొన్నారు.పెద్దలు, పిల్లలు వయస్సుతో పని లేకుండా రోజంతా సంతోషంగా గడిపారు.పిల్లలు ఆట పాటలతో, నృత్యాలు చేస్తూ ఎంజాయ్ చేశారు.ప్రతి రోజు ఇంటి వద్ద ఆడవారు వంట చేస్తే మగవారు భోజనం చేస్తారు కాని వన భోజనాల జాతరలో మాత్రం మగ వారే వంటలు చేసి అందరికి వడ్డించడం గమనార్హం.ఉదయం నుండి సాయంత్రం వరకు





పొలాల వద్ద,అడవిలో వంటలు చేసుకుని,సంతోషంగా గడిపి రాత్రి వరకు గ్రామంలోకి వచ్చారు.వరుణ దేవుడు కరుణించి వర్షాలు సమృద్ధిగా కురవాలని గ్రామస్థులు గ్రామ దేవతలకు,వన దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వృద్ధాశ్రమ వృద్ధులు పిహెచ్సి డాక్టర్ల సేవలు పొందాలి

**ఐసిడిఎస్ పీఓ మమత**







**మిర్యాలగూడ నవభూమి, జూలై 20:-** అనాధాశ్రమ వృద్ధులు సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత కోరారు. మిర్యాలగూడ మండలం గురుసాయి వెల్ఫేర్ అసోసియేషన్ అవంతిపురం వృద్ధాశ్రమం, మిర్యాలగూడ పట్టణం బాపూజీనగర్ సంరక్ష ఓల్డేజ్ హోమ్ వృద్ధాశ్రమంను సందర్శించారు. వృద్ధాశ్రమంలో మౌలిక వసతులు భోజనం, రూమ్స్, మంచి నీటి సదుపాయం, టాయిలెట్స్, వంటగది పరిశుభ్రత తదితరుల వసతులను ప్రత్యేకంగా పీఓ మమత పరిశీలించారు. అదేవిధంగా వారి ఆరోగ్య పరిస్థితులను గురించి అడిగి తెలుసుకుని, వారికి అవసరమైన మెడిసిన్ మెడికల్ కిట్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. అత్యవసర ఆరోగ్య పరిస్థితులు ఉన్నప్పుడు, సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సేవలను వినియోగించుకోవాలన్నారు. అవంతిపురం ఆశ్రమ నిర్వాహకులు మోహన్ రెడ్డి, బాపూజీ నగర్ ఆశ్రమ నిర్వాహకులు జి.రమేష్ తో మాట్లాడి వృద్ధాశ్రమంలో ఉన్న వసతులను గురించి చర్చించారు. ఆశ్రమంలో ఎల్లప్పుడూ పరిశుభ్రతను పాటిస్తూ, అక్కడ ఉన్న పెద్ద వారిని జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. అదేవిధంగా అక్కడ ఉన్న పెద్దవారిని ఆప్యాయంగా పలకరించి యోగ క్షేమాలను, అక్కడి వసతులను గురించి అడిగి తెలుసుకొన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ రాధిక, బ్లాక్ కో ఆర్డినేటర్ కవిత పాల్గొన్నారు.

## గాంధారి మైసమ్మను దర్శించుకున్న బీజేపీ నాయకులు



**రామకృష్ణాపూర్-నవభూమి** పట్టణ పరిధిలోని బొక్కలగుట్ట గాంధారి మైసమ్మ బోనాల జాతర సందర్భంగా ఆదివారం పట్టణ బిజెపి నాయకులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్,పట్టణ అధ్యక్షులు ఠాకూర్ ధన్ సింగ్ లు అమ్మవారికి మొక్కులు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ చెన్నూరు నియోజకవర్గం, మంచిర్యాల జిల్లా ప్రజలపై అమ్మవారు చల్లని చూపు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధానకార్యదర్శి దుర్గం అశోక్, డి వి దీక్షితులు, దేవరానేని సంజీవరావు, జనార్దన్, కోటపల్లి మండల మాజీ అధ్యక్షులు రామన్న తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ నగర్‌లో ఆషాడ మాసం గోరింటాకు సంబరాలు

**మహాదేవపూర్, జులై 20, నవభూమి** మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఆర్యవైశ్య యువజన సంఘంలో వాసవి నగర్ మహిళలు గోరింటాకు సంబరాలు నిర్వహించారు. ఆషాడ మాసం చివరి ఆదివారం రోజున మహిళలు గోరింటాకును అలంకరించుకొని పండగ వాతావరణాన్ని సృష్టించారు. అమ్మవారికి పూజలు నిర్వహించి ఆషాడ మాస గోరింటాకు సంబురాలను చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వాసవి నగర్ మహిళలు పోల్సాని సునీత, సిరిపురం రేఖ, కలికోట వనజ, కనక లక్ష్మి, చిటికేసి సవిత, సునీత, పావని, శారద, పద్మ, అనిత, స్రవంతితో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.




# హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం



**హైదరాబాద్, నవభూమి:-** తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్ మహానగరంలో వరుసగా నాలుగో రోజు వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అంబర్‌పేట్, తార్నాక, ఉప్పల్, హబ్సిగూడ, మలక్ పేట, చాదర్‌ఘాట్, సైదాబాద్, సంతోష్ నగర్, హిమాయత్ నగర్, నల్లకుంటతోపాటు బషీర్‌బాగ్‌లో భారీ వర్షం కురుస్తుంది.బంగాళాఖాతంలో ఉపరితల ద్రోణి అవరించి ఉంది. దీంతో జులై 24వ తేదీన ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుంది. ఆ క్రమంలో రెండు రోజుల పాటు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. అలాగే తెలంగాణలో పలు జిల్లాల్లో భారీ వర్షం కురవనుందని సూచించింది.అందులోభాగంగా హైదరాబాద్ సహా 10 జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. అలాగే మరో 15 జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను వాతావరణ శాఖ జారీ చేసింది. మరోవైపు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.మరోవైపు శనివారం భాగ్యనగరంలో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం సూచించింది. వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేసింది. మరోవైపు హైదరాబాద్‌లో భారీ వర్షాలపై సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులతో చర్చిస్తూ.. కీలక సూచనలు చేస్తున్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు రావాలని ప్రజలకు ఆయన సూచించారు.ఇంకోవైపు జీహెచ్‌ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్, హైడ్రా కమిషనర్, పోలీస్ కమిషనర్, వాటర్‌వర్క్స్‌తోపాటు ఇతర అధికారులను అప్రమత్తం చేశామని చెప్పారు. భారీ వర్షాలపై ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రజలకు సీఎం సూచించారు. నగరంలో వర్షపు నీరు నిల్వకుండా చర్యలు తీసుకున్నామని వివరించారు.

## జర్నలిజానికి నైతిక దిక్సూచి మల్లావజ్జుల వంశీ విద్యానంద్

### సివిల్ సొసైటీ ఫోరం కార్యవర్గ సభ్యులు



**రామగిరి, జులై 20 నవభూమి న్యూస్:**జర్నలిజానికి నైతిక దిక్సూచి మల్లావజ్జుల వంశీవిద్యానంద్ అని సివిల్ సొసైటీ ఫోరం (సిఎస్‌ఎఫ్) కార్యవర్గ సభ్యులు ముచ్చకుర్తి చంద్ర మౌళి, లక్కం బిక్షపతి, వనం శివానందం, బల్ల శివశంకర్, తోట వేణు, ముడుతనపల్లి సారయ్య లు అన్నారు. రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని సాయిరాం గార్డెన్ లో ఆదివారం ఐజెయు అనుబంధ తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు(టిడబ్ల్యూజెయు) పెద్దపల్లి జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వారు హాజరై టిడబ్ల్యూజెయు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మల్లావజ్జుల వంశీవిద్యానంద్ ని ఘనంగా శాలువాతో సన్మానించి చిత్రపటం అందచేశారు. ఈ సంధర్బంగా సివిల్ సొసైటీ ఫోరం (సిఎస్‌ఎఫ్) కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ అధ్యక్షులు మల్లావజ్జుల వంశీవిద్యానంద్ జర్నలిజంలో నైతిక విలువలను అమలు చేస్తూ, మీడియాను ప్రజల సమస్యలపై స్పందించే ప్రాథమిక వేదికగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. ఆయన నాయకత్వంలో పెద్దపల్లి జిల్లా ప్రెస్ క్లబ్ చక్కటి ప్రమాణాలను నిలబెడుతోందన్నారు. ఫోర్త్ ఎస్టేట్‌కు స్ఫూర్తిదాయక దారి చూపుతున్నారని ప్రశంసించారు.

పద్మశాలి సంఘం

## ఆధ్వర్యంలో మాత నల్ల పోచమ్మకు ఘనంగా బోనాలు

### డిజె ,డప్పులతో యువకుల నృత్యాలు



**మెదక్ నవభూమి ప్రతినిధి:** అమ్మలగన్న అమ్మ మాత నల్ల పోచమ్మ దయతో మెదక్ పట్టణ ప్రజలు అందరుసుఖసంతోషాలతో ఉండాలని మెదక్ పద్మశాలి సంఘం అధ్యక్షులు చెన్న రామచంద్రం, కార్యదర్శి విజయ్ కుమార్, కోశాధికారి బొద్దుల కృష్ణ లు అన్నారు. ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని మెదక్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ మాత నల్ల పోచమ్మ బోనాలునిర్వహించారు. ఈ బోనాల కార్యక్రమం ఫతే నగర్ లో గల పద్మశాలి సంఘం నుండి డిజె సౌండ్, డప్పు చప్పుళ్ళు, పొత్తరాజుల విన్యాసాలు యువకుల నృత్యాల మధ్య అంగ రంగ వైభవంగా బోనాలను పుర విధుల గుండ ఊరేగించి అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం భాద్యులు జిల్లా అధ్యక్షుడు మ్యాకల జయరాములు, సంఘం బాధ్యులు నర్సింలు, రమేష్, సుధాకర్, పెంటయ్య, లక్ష్మీ నారాయణ, కృష్ణ మూర్తి, నర్సింలు,సత్యం, తో పాటు తదితరులు ఉన్నారు.

## మొరంగపల్లిలో గ్రామ దేవత దుర్గామాతకు ముదిరాజ్ సంఘం బోనాల సంబరాలు





**మోమిన్ పేట్ నవభూమి:** మోమిన్ పేట్ మండల పరిధిలో మోరంగపల్లి గ్రామంలో గ్రామ దేవత దుర్గామాతకు ముదిరాజ్ సంఘం తరపున ఘనంగా బోనాల ఉత్సవ పండుగ సంబరాలు సాంప్రదాయ దుస్తులు ధరించి ఊరుకు ఆకర్షణీయంగా ముదిరాజ్ సంఘం పెద్దల సమక్షం తరపున100 బోనాలతో అలంకరణ భాజా భజంత్రీలతో ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు గ్రామ దేవత దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి. పంటలు బాగా పండి గ్రామ ప్రజలు బాగుండాలని ప్రత్యేక పూజలు,ప్రార్థనలు ముదిరాజ్ సంఘం పెద్దలు, మహిళలు, యువకుల తో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగింది కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు యువకులు తో ఘనంగా నిర్వహించడం జరిగింది

## కన్నుల పండుగగా

# ఆషాడ మాస బోనాల జాతర

◆ పాల్గొన్న కార్మిక,ఉపాధి,భూగర్భ శాఖ మంత్రి వివేక్





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి-నవభూమి** ఆషాడ మాస బోనాల జాతర సందర్భంగా రాష్ట్ర కార్మిక,ఉపాధి,భూగర్భ శాఖ మంత్రి,చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఆదివారం జిల్లాలో పర్యటించారు. మందమర్రి మండలం బొక్కలగుట్ట ప్రాంతంలోని గాంధారి మైసమ్మ తల్లి ఆలయంలో, నస్పూర్ మండలం సిసిసి కార్నర్ లోని ఆదిపరాశక్తి భువనేశ్వరి మాత దేవాలయంలో,మందమర్రి మండలం వెంకటాపూర్ గ్రామంలోని పోచమ్మ బోనాల పండుగలో పాల్గొని వేద పండితులు మంత్రోచ్ఛరణల మధ్య పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధిపై అమ్మవారి చల్లని చూపు ఉండాలని, రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసి ప్రజలకు అవసరమైన సదుపాయాలను పూర్తి స్థాయిలో అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఇలాంటి జాతరలు సంప్రదాయాలను గౌరవిస్తూ ప్రజల నమ్మకానికి విలువ ఇస్తామని, ఇలాంటి వేడుకల ద్వారా ప్రజలలో ఆధ్యాత్మిక భావన పెంపొందుతుందని తెలిపారు. దేవతామూర్తుల ఆరాధనతో రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. అనంతరం బొక్కలగుట్టలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి డిసిపి ఎ భాస్కర్ తో కలిసి హాజరయ్యారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు గ్రామంలో నెలకొన్న వివిధ సమస్యల వివరాలను రాష్ట్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా రాష్ట్రమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమం దిశగా నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రజలందరి అభిప్రాయాలను గౌరవిస్తూ ఆధ్యాత్మిక అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని తెలిపారు. బొక్కలగుట్ట గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా అధికారుల సమస్యలతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ పరిధిలో ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు దాదాపు 5 కోట్ల రూపాయల వ్యయంతో సబ్ స్టేషన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 2 సబ్ స్టేషన్లను ప్రారంభించడం జరిగిందని, మిగతా 3 సబ్ స్టేషన్ల కొరకు స్థలాలను గుర్తించి ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అర్హులైన నిరుపేదలందరికీ గూడు కల్పించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రేషన్ కార్డుదారులకు జూన్, జులై, ఆగస్టు 3 సంబంధించి ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా సన్నబియ్యంను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హత గల వారికి కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి అవకాశం కల్పిస్తూ ఇందిరమ్మ మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలను ప్రోత్సహిస్తూ అనేక వ్యాపారాలలో అవదర్శం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచి నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పేద ప్రజల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందించేందుకు సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దండకారణ్యంలో ఆదివాసీలపై దాడులను ఆపాలి

◆ ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం

◆ ఆపరేషన్ కగార్‌ను నిలిపి వేయాలి



**కాటారం,జులై 20 నవభూమి ప్రతినిధి:**ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాటారం మండల కేంద్రంలో ఆదివాసీలపై దాడులకు వ్యతిరేకంగా ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక జులై 27, 2025 ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్బంగా కాటారం మండల కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభకు సంబందించిన సన్నాహక సమావేశాన్ని ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఆవిష్కరించారు.ఈ సందర్బంగా ఆదివాసీ హక్కుల సంఘీభావ పోరాట వేదిక నాయకులు మాట్లాడుతూ..అడవుల లోని కొట్లాది అటవీ, ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్ట బెట్ట దానికి 1990 నుండి 2025 వరకు ఆపరేషన్ జన జాగరన్ అభియాన్,సల్వాజుడం,గ్రీన్ హంట్, ఆపరేషన్ సమాధాన్,ఆపరేషన్ అనకొండ,చివరకు ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులను అడవుల నుండి వెళ్ల గొట్టే ప్రయత్నాలు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదని,అందులో భాగంగానే ఆరు నెలల పసి గుడ్డు మంగ్లీ సోడి మొదలు రేణుక మిడ్కో వరకు దాడులు,హత్యలు, అత్యాచారాలు కొన సాగిస్తున్నదని ఆరోపించారు. దీనికోసం ఆదివాసీలకు అన్ని వర్గాల ప్రజలు, దళితులు,మేధావులు, హక్కుల కార్యకర్తలు అండగా ఉండాలని కోరారు.భూమి,భుక్తి,విముక్తి, ఆత్మగౌరవం కోసం జరిగిన పోరాటంలో ఆదివాసుల పై జరిగిన హత్య కాండను నిరసిస్తూ ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభను నిర్వహిస్తుంది.కావున ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు,రైతులు,రైతు కూలీలు,కార్మిక,కర్షక, మహిళా,యువజన,విద్యార్థి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు.ఈ కార్య క్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక నాయకులు ముడిమడుగుల మల్లన్న, దాముక లక్ష్మణ్,టి.రత్న కుమార్,బాలసాని రాజయ్య,గుమ్మడి కొమురయ్య,రామిళ్ల బాపు,పీక కిరణ్,ఐతా బాపు,లెనిన్,ఆదివాసీ నాయకులు సుంకరి మల్లేష్,పొలం రాజేందర్,సోదుల శంకర్,కత్తెర్ల మధునయ్య, అక్కల బాపు తదితరులు పాల్గొన్నారు.

# గోరింటాకుతో రకరకాల చర్మ వ్యాధులు నయమవుతాయి







**భూపాలపల్లి,జూలై 20 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని అయ్యప్ప ఫంక్షన్ హాల్ లో ఆదివారం రోజున కాటారం మండల ఆర్యవైశ్య మహిళా సంఘం ఆద్వర్యంలో ఆషాఢమాసం సందర్భంగా మహిళలంతా ఒకచోట చేరి గోరింటాకు సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళా సభ్యులందరూ కలిసి మొదటగా గోరింటాకు చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి,ఆకులను కట్ చేసి,ఆకులను దంచి ఒకరి చేతులకు ఒకరు పెట్టుకుంటూ పట్టణంలో హడావుడి చేశారు.ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ..ఆషాఢ మాసం వచ్చిందంటే చాలు మహిళలకు గొరంటాకు గుర్తుకు వస్తుందని, ఆషాఢమాసంలో ఒక్క రోజైనా గోరింటాకు పెట్టుకోవాలని అన్నారు.అంతేకాక గోరింటాకులో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయని,రకరకాల చర్మ వ్యాధులు గోరింటాకుతో నయమవుతాయని తెలిపారు.ప్రతి సంవత్సరం ఆషాఢమాసంలో గోరింటాకు సంబరాలను ఒక పండుగ వాతావరణం లాగా నిర్వహించుకుంటాం అని తెలియజేసారు.గోరింట ఆకులే కాకుండా గోరింట పూలు,వేర్లు,బెరడు,విత్తనాలు



కూడా ఎన్నో ఔషధ గుణాలు కల్గి ఉంటాయని పేర్కొన్నారు.గోరింటాకు తో శరీరంలో ఏర్పడే అలర్జీ లను నయం చేసు కోవచ్చని,శరీరం పై ఆటలమ్మ మచ్చలు ఏర్పడితే గోరింటాకును బాగా నూరి పూసి నట్లయితే మంచి ఫలితం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాటారం మండల ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు బచ్చు మధుమతి,సభ్యులు మద్ది నీరజ,మద్ది శ్రీదేవి,పవిత్రం నిర్మల,బచ్చు ప్రేమలత, చంద శోభ,తోట శైలజ,బీమారపు పద్మ,కలికోట కల్పన,వోల్లాల మాధవి,దారం రమ,నర్సిన రాజశ్రీ, సామ స్వరూప రాణి,పుల్లూరి రాధిక తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో దరఖాస్తుల ఆహ్వానం

### పాఠశాల ప్రత్యేక అధికారి చల్ల సునిత



**కాటారం,జూలై 20 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో 2025 – 26 విద్యా సంవత్సరానికి గాను ఖాళీగా ఉన్న సీట్లకు ప్రవేశాల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రత్యేక అధికారి తెలిపారు.వివరాల్లోకి వెళితే ఆరవ తరగతిలో పది సీట్లు ఖాళీగా ఉన్నాయని,అలాగే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం నకు గాను బైపీసి లో 10 సీట్లు,ఎంపీసీ లో 20 సీట్లు ఖాళీగా ఉన్నాయని పాఠశాల ప్రత్యేక అధికారి చల్ల సునిత ఒక ప్రకటనలో తెలియజేసారు.కావున విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కడుదుల కర్ణాకర్ రెడ్డికి మాతృ వియోగం

### సంతాపం తెలిపిన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**పాలకుర్తి నవభూమి జూలై 20** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి పట్టణ అధ్యక్షులు కడుదుల కరుణాకర్ రెడ్డి తల్లి కడుదుల మల్లమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందగా, బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శనివారం పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి,బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్,జెడ్పి ఫ్లోర్ లీడర్, తాజా మాజీ జెడ్పిటిసి పుస్కురి శ్రీనివాసరావు,తాజా మాజీ ఎంపీపీ నల్లా నాగిరెడ్డి,ఏఎంసీ చైర్మన్ ముస్కు రాంబాబు,మాజీ ప్రజాప్రతినిధులు భారత రాష్ట్ర సమితి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తికి మినీ స్టేడియం మంజూరుకై సీఎంను కలిసిన ఎమ్మెల్యే

### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి



**పాలకుర్తి నవభూమి జూలై 20 :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లోని అధికారిక నివాసంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రితో విశేషంగా చర్చించారు.ప్రత్యేకంగా పాలకుర్తి నియోజకవర్గానికి మినీ స్టేడియం ఏర్పాటు కావాలన్న అభ్యర్థనను ఎమ్మెల్యే యశశ్వినిరెడ్డి సీఎం దృష్టికి తీసుకెళ్లి,పాలకుర్తి నియోజకవర్గం లో యువత ఎక్కువగా ఉన్నందున, అది స్థానిక యువత కోసం, క్రీడా అభివృద్ధి కోసం ఎంతో అవసరమని వివరించారు.దీనిపై వెంటనే సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే మంజూరు చేస్తాను అంటూ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ స్పందనపై హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,పాలకుర్తి ప్రజల తరపున ముఖ్యమంత్రికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్‌లో సేవలకు గుర్తింపు



**కాటారం,జూలై 20 నవభూమి ప్రతినిధి:**వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆద్వర్యంలో మే నెలలో జరిగిన కాళేశ్వరం సరస్వతి పుష్కరాలలో 12 రోజులు ఉదయం 8 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ఏకధాటిగా అన్న ప్రసాద వితరణ చేసారు.ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ నుండి ఒక కమిటీ నియమించి ఆ కమిటీ కి చైర్మన్ గా కాటారం కు చెందిన పవిత్రం శ్రీనివాస్ ను ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ నియమించాడు. చైర్మన్ పవిత్రం శ్రీనివాస్ కమిటీ సభ్యులు,దాతల సహాయ సహకారాలతో పుష్కరాలలో సుమారు ఒక లక్ష మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ చేసారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు గాను ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని రాజమండ్రి లో జరిగిన వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ మిడ్ కాన్ సమావేశంలో చైర్మన్ పవిత్రం శ్రీనివాస్ కు వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ వెండి మెమెంటో ను బహూకరించాడు.వెండి మెమెంటో గ్రహీత పవిత్రం శ్రీనివాస్ వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సంస్థకు,ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ కు కృతజ్ఞతలు తెలియజేశాడు.

## కార్పొరేటివ్ అడ్మినిస్ట్రేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా పవిత్రం శ్రీనివాస్



**కాటారం,జూలై 20 నవభూమి ప్రతినిధి:**వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సంస్థలో ప్రతి సంవత్సరం ఉత్తమ సేవలు అందించిన వాసవియన్లను గుర్తించి ప్రమోషన్ లు ఇవ్వడం జరుగుతుంది.అదే మాదిరిగా ఆదివారం రోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని రాజమండ్రి లో జరిగిన వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ మిడ్ కాన్ సమావేశంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ లో వైస్ ప్రెసిడెంట్ గా కొన సాగుతున్న పవిత్రం శ్రీనివాస్ చేసిన ఉత్తమ సేవలను గుర్తించి ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ పవిత్రం శ్రీనివాస్ కు వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ కార్పొరేటివ్ అడ్మినిస్ట్రేషన్ వైస్ ప్రెసిడెంట్ గా ప్రమోషన్ ఇస్తూ,అతనితో ప్రమాణ స్వీకారం చేయించాడు.ఈ పదవితో నాపై ఇంకొంచెం బాధ్యత పెరిగిందని,వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ నుండి ఎలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించిన అందులో ముందుంటానని పవిత్రం శ్రీనివాస్ అన్నాడు.

# పుట్టిన రోజు వేడుకలకు దూరంగా జగ్గారెడ్డి.. ఎందుకంటే



**సంగారెడ్డి, నవభూమి:-** టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి (%ూజజ ఔశీతీఆఱఅస్త్రూతీవంఱనవత్ జీుప్రస్త్రుతీవసుఎ%) తన పుట్టిన రోజుకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ ఏడాది తన పుట్టిన రోజు వేడుకలకు దూరంగా ఉండాలని నిర్ణయించారు జగ్గారెడ్డి. ఈనెల 7న జగ్గారెడ్డి, ఆయన కూతురు జయారెడ్డి పుట్టిన రోజు. ప్రతీ ఏటా వీరి బర్త్‌డే సెలబ్రేషన్స్‌ను కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకుల ఆధ్వర్యంగా ఘనంగా నిర్వహించుకుంటారు. అయితే పాశమైలారం సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో 39 మంది కార్మికులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషాద ఘటన నేపథ్యంలో పుట్టిన రోజు వేడుకలకు దూరంగా ఉండాలని ఆయన నిర్ణయించారు.సంగారెడ్డి జిల్లాలో ప్రమాదం జరగడంతో జిల్లా అధికార యంత్రాంగం అంతా సహాయక చర్యల్లో నిమగ్నమైందని.. ఇంకా కొంతమంది ఆచూకీ తెలియడం లేదని... ప్రస్తుత ఈ విషాద సమయంలో తన పుట్టినరోజు వేడుకలు జరపడం సరైనది కాదంటూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తెలిపారు. 'కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, నా అభిమానులు ఎవరూ కూడా నా బర్త్ డే వేడుకలు జరపొద్దు. ఎక్కడా ఫ్లెక్సీలు పెట్టొద్దని' జగ్గారెడ్డి సూచించారు.మరోవైపు సిగాచి పరిశ్రమలో పేలుడు ఘటన జరిగి నేటికి ఆరు రోజులు. ఇప్పటికే ఎక్స్‌పర్ట్స్ , హై లెవెల్ కమిటీలు ప్రమాద స్థలిని పరిశీలించాయి. అలాగే ఆరో రోజు కూడా ఘటనా స్థలిలో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. భవన శిథిలాలను ఎస్‌డీఆర్ఎఫ్, హైడ్రా సిబ్బంది తొలగిస్తున్నారు. ప్రమాద సమయంలో 143 మంది ఉండగా ఇంకా తొమ్మిది మంది ఆచూకీ లభించని పరిస్థితి. ఇప్పటి వరకు ప్రమాదంలో 39 మంది మృతిచెందగా.. 34 మృతదేహాలను గుర్తించారు. పటాన్‌చెరు ఏరియా ఆస్పత్రిలో ఐదు గుర్తు తెలియని మృతదేహాలు ఉన్నాయి.

## కాటారం మహిళా ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**భూపాలపల్లి,జూలై 20 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల మహిళా ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం రోజున కాటారం మండల కేంద్రంలోని అయ్యప్ప ఫంక్షన్ హాల్ లో సభ్యులందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కాటారం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మద్ది నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఈ నూతన కమిటీని ఎన్నుకున్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలుగా మద్ది నీరజ,ప్రధాన కార్యదర్శిగా చందా శోభారాణి,కోశాధికారిగా బీరెల్లి పావని లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల ఆర్యవైశ్యులు నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,శాలువాలతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య అధ్యక్షుడు మద్ది నవీన్ కుమార్,అయ్యప్ప ఆలయ చైర్మన్ బచ్చు ప్రకాష్,మహిళా ఆర్యవైశ్య సంఘం ప్రస్తుత అధ్యక్షురాలు బచ్చు మధుమతి,ఆర్యవైశ్య మహిళలు వొల్లాల మాధవి,మద్ది శ్రీదేవి,పవిత్రం నిర్మల,బచ్చు ప్రేమలత,తోట శైలజ,బీమారపు పద్మ,కలికోట కల్పన,దారం రమ,నర్సిన రాజశ్రీ, సామ స్వరూప రాణి,పుల్లూరి రాధిక తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ధన్వాడ గ్రామస్థులు

### చిన్నారి గుండె చికిత్సకు 73,400/- ఆర్థిక సహాయం

**కాటారం,జూలై 20 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన బోడ శ్రీధర్ కూతురు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్ లోని హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది.నిరుపేద కుటుంబానికి చెందిన బోడ శ్రీధర్ కు ఆర్థిక స్తోమత లేక చికిత్స కోసం డబ్బులు లేక ఇబ్బందులు పడుతుండడంతో ధన్వాడ గ్రామానికి చెందిన స్నేహితులు,గ్రామ పెద్దలు, శ్రేయోభిలాషులు మానవత్వంతో ఆలోచించి తలా కొంత సహాయం చేసి ఆదివారం రోజున హైదరాబాద్ హాస్పిటల్ లో 73,400/-రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.చిన్నారి గుండె చికిత్సకు ఇంకా చాలా వరకు డబ్బులు అవసరం అని,దాతలు ముందుకు వచ్చి నిరుపేద చిన్నారిని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. మానవత్వంతో ఆర్థిక సహాయం అందించిన ధన్వాడ గ్రామస్తులను పలువురుఅభినందించారు.

## నేడు భూపాలపల్లిలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన




**కాటారం,జూలై 20 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు తెలియ జేయునది ఏమనగా నేటి రోజు ఉదయం 11 గంటలకు భూపాలపల్లి లోని పోలీస్ స్టేషన్ ప్రక్కన గల జిల్లా గ్రంథాలయంలో కోట రాజబాపు జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా జరిగే ప్రమాణ స్వీకార మహోత్సవం నకు తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరవుతారు.కావున కాటారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు అందరూ ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలని కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటన లో తెలియజేసారు.

## కస్తూరిబాగాంధీ పాఠశాలలో దరఖాస్తుల ఆహ్వానం

**మహాముత్తారం జులై20 నవభూమి:** మహాముత్తారం మండలంలోని కస్తూరిబా గాంధీ ఆశ్రమ పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం పలుకుతున్నట్లు పాఠశాల ప్రత్యేక అధికారి చైతన్య ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరానికి సీఈసీ 30 ఎంపిహెచ్డబ్ల్యు 30 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఈ ఖాళీలకు స్పాట్ అడ్మిషన్లు ఇవ్వబడునని తెలిపారు.

## కవి రచయిత నూనె రాజేశంకు సన్మానం

**రామగిరి జులై 20 నవభూమి న్యూస్:** కరీంనగర్ ఫిలిమ్ భవన్‌లో తెలంగాణ రచయితల సంఘం ఆధ్వర్యంలో మహా కవి దాశరథి కృష్ణమాచార్య శత జయంతి ఉత్సవ సదస్సు మరియు కవి సమ్మేళనం ఆదివారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి కవులు రచయితలు పాల్గొని మహాకవి దాశరథి రాసిన పాటలను పద్యాలను కవితలను ఆలపించారు అందులో భాగంగా కవి రచయిత నూనె రాజేశం ముదిరాజ్ పాల్గొని కవిత గానం చేశారు అనంతరం కవులతో పాటుగా రచయితల సంఘం నిర్వాహకులు ముఖ్య అతిథిగా గంగుల కమలాకర్ జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం నిర్వాహకులు అధ్యక్షులు కొత్త అనిల్ కుమార్ గోమాటి శంకర్ ప్రసాద్ ప్రధాన కార్యదర్శి గన్నమరాజు గిరిజా మహార్ బాబు తిరునగరి శరత్ చందన్ గంద్ర లక్షణరావు తదితరుల చేతుల మీదుగా నూనె రాజేశంను శాలువా ప్రశంస పత్రంతో ఘనంగా సన్మానించారు కవులు రాసిన కవితలను ముద్రణకు పంపుతామని అన్నారు.




# ఎత్తిపోతల భూసేకరణకు రైతులు సహకరించాలి




**హుజూర్‌నగర్ ,నవభూమి:-** ఎత్తిపోతల పథకాల నిర్మాణానికి భూసేకరణకు రైతులు సహకరించాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోరారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన కాంగ్రెస్ నేత నిజాముద్దీన్ సంతాపసభలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ కొత్త ఎత్తిపోతల పథకాల నిర్మాణానికి పైప్‌లైన్లు వేసేందుకు అవసరమైన భూసేకరణ కు రైతులు సహకరించాలన్నారు. 55వేల ఎకరాలకు సాగునీరు అందించేందు కు రూ.1800 కోట్లతో ముక్త్యాల ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించామని, భూ సేకరణలో రైతులు అవాంతరాలు కలిగించవద్దన్నారు. భూసేకరణకు భూము లు ఇచ్చే రైతులకు ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందన్నారు. మార్కెట్ కంటే అదనపు ధర కల్పిస్తున్నామని, రైతులు మం చి ఆలోచనతో భూమి ఇవ్వాలని కోరారు. ఎత్తిపోతల పథకాల నిర్వహణ బాధ్యతను రైతులు సమష్టిగా తీసుకోవాలన్నారు. ఎంబీ కెనాల్‌పై కూలిన వంతెన స్థానంలో కొత్త వంతెనను నిర్మిస్తామన్నారు. దివంగత కాంగ్రెస్ నేత నిజాముద్దీన్ విగ్రహఏర్పాటుకు కృషి చేస్తామని మంత్రి ఉత్తమ్ అన్నారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో కోదాడ ఎమ్మె ల్యే పద్మావతిరెడ్డి, వేనేపల్లి చందర్‌రావు, తన్నీరు మల్లికార్జున్‌రావు, యరగాని నాగన్న, ఈడ్పుగంటి సుబ్బారావు, దొంగరి వెంకటేశ్వర్లు, గొట్టె రామయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్, మార్కెట్ చైర్మన రాధిక, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దొంగరి సత్యనారాయణ, మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాసు, జక్కుల వెంకయ్య, లక్ష్మీనారాయణరెడ్డి, చక్కెర వీరారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మంజూనాయక్, పెండెం శ్రీనివాస్, కొట్టే సైదేశ్వరరావు, అజీజ్‌పాషా, దొంతగాని శ్రీనివాస్, సంత్‌పరెడ్డి, గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పన్నులే ఆధారం



**సూర్యాపేట నవభూమి:** వర్షాకాలం వ్యాధులు ప్రబలేందుకు అవకాశం ఉంటుంది. ఈ సమయంలో గ్రామాలు ఎంతో పరిశుభ్రంగా ఉంచాల్సి ఉంటుంది. ఈ ఏడాది పంచాయతీల జనాభా ఆధారంగా 15వ ఫైనాన్స నిధులు విడుదలవుతాయి. ఒక వ్యక్తి రూ.99.05 చొప్పున విడుదల చేస్తారు. ఎస్టీ జనాభా ఉన్నచోట మొత్తం బడ్జెట్‌లో 15 నుంచి 20శాతం అధికంగా నిధులు విడుదలవుతాయి. అదేవిధంగా స్టేట్ ఫైనాన్స కార్పోరేషన ద్వారా జనాభాధారంగా నిధుల విడుదల ఉంటుంది. ప్రస్తుతం పంచాయతీ పాలకవర్గాలు లేకపోవడంతో 15 ఫైనాన్స నిధులు నిలిచిపోయాయి. ఈ నిధులతో రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి ట్యాంకులు, వీధిలైట్లు ఏర్పాటుచేయాలి. అదేవిధంగా స్టేట్ ఫైనాన్స కార్పొరేషన నిధులతో ఇతర అనేక పనులు చేపట్టాల్సి ఉంది. బీఆర్ఎస్ హయాంలో పల్లె ప్రగతి కార్యక్రమాన్ని చేపట్టి అనేక అభివృద్ధి పనులు చేపట్టారు. వీటికోసం ప్రత్యేక నిధులు కేటాయించారు. ప్రతిగ్రామపంచాయతీకి ట్రాక్టర్‌ను అందజేశారు. ఆ సమయంలో కంపచెట్లను తొలగించడం, రోడ్ల నిర్మాణం, నర్సరీలను ఏర్పాటుచేయడం, శ్మశానవాటికల నిర్మాణాలను చేపట్టారు.అదనంగా 11 పంచాయతీలు ప్రస్తుతం జిల్లాలో 475 పంచాయతీలు ఉండగా మరో 11 పంచాయతీలను అదనంగా ఏర్పాటుచేశారు. మొత్తం 486 పంచాయతీలు కానున్నాయి. ఇటీవల కార్యదర్శుల నియామకం చేపట్టినప్పటికీ ఇంకా 20 పంచాయతీలకు కార్యదర్శుల కొరత నెలకొంది. జిల్లావ్యాప్తంగా 1925 మంది మల్టీపర్పస్ వర్కర్స్(పారిశుధ్య సిబ్బంది) పనిచేస్తున్నారు. వీరందరికీ రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు అందజేస్తోంది. పంచాయతీ జనాభా ఆధారంగా ఇద్దరు నుంచి నలుగురి వరకు సిబ్బంది ఉన్నారు. 2022-23లో కేంద్ర ప్రభుత్వ నిధులు రూ.47.6కోట్లు మంజూరయ్యాయి. అదేసంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం నిధులు రూ.6.75 కోట్లు మంజూరయ్యాయి.ఇంటి పన్నులతోనే ప్రస్తుత పనులు ఇంటి పన్నులు వసూలు చేసి పంచాయతీల్లో అత్యవసర పనులు చేపడుతున్నారు. జిల్లాలో రూ.12.24 కోట్ల ఇంటి పన్నులు వసూలు కావాల్సి ఉండగా నేటి వరకు రూ.11.15 కోట్లు వసూలయ్యాయి. సుమారు 92శాతం వసూలయినట్లు అధికారులు చెబుతున్నారు.బిల్లులు రాక మాజీసర్పంచలు సతమతం గ్రామాభివృద్ధి కోసం కొంతమంది సర్పంచలు కాంట్రాక్టర్ అవతారాలు ఎత్తి ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారు. సీసీరోడ్లు, మురుగు కాల్వులు, మంచినీటి ట్యాంకులను నిర్మించారు. సొంత డబ్బులతో పనులు చేయగా వాటికి ఇంకా బిల్లులు రాలేదు. జిల్లావ్యాప్తంగా రూ.7.6కోట్లు కాంట్రాక్టర్లకు చెల్లించాల్సి ఉంది.ఎన్నికలు అయితేనే నిధులు పంచాయతీ ఎన్నికలు ఎంతతొందరగా పూర్తయితే నిధుల మంజూరు కూడా వేగవంతమవుతుంది. కేంద, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఉటుంది. అప్పటి వరకు గ్రామకార్యదర్శులదే భారం. సర్పంచ ఎన్నికలు పూర్తయితే ఎమ్మెల్యేలు కూడా గ్రామాలకు నిధులు కేటాయించే అవకాశం ఉంది. ఎన్నికలు నిర్వహించక ఆలస్యమవుతున్నా కొద్దీ అభివృద్ధి కుంటుపడుతుంది.నిధులు చెల్లిస్తాం ప్రభుత్వం నుంచి నిధులు రాగానే కాంట్రాక్టర్లకు నిధులు చెల్లిస్తాం. ఇప్పటికే రూ.7.6కోట్లు చెల్లించాల్సి ఉంది. 20మంది గ్రామకార్యదర్శుల పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి. వాటిపై ప్రభుత్వానికి నివేదిక సమర్పించాం.

# రేషన్‌కార్డుల కల నెరవేరింది



**యాదగిరిగుట్ట నవభూమి:-** పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాని రేషన్ కార్డులు, కాం గ్రెస్ ప్రభుత్వంలో అందజేసి పేదల కల నెరవేరుస్తున్నామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిల య్య అన్నారు. శుక్రవారం పట్టణంలో ఆలేరు నియోజకవర్గవ్యాప్తంగా మంజూరైన రేషన్‌కార్డులను లబ్ధిదారుల కు అందజేసి మాట్లాడారు. సంక్షేమ పథకాలన్నింటికీ మూలమైన రేషన్‌కార్డులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రం వస్తే బతుకులు బాగుపడతాయని నమ్మించి మోసం చేసిన గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్కరేషన్‌కార్డు ఇవ్వలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 5.60లక్షల నూతన రేషన్‌కార్డులు ఇస్తున్నట్లు తెలిపారు. ఇందిర మ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుక, సిమెంట్, ఇనుము, ఇత ర సామగ్రి తక్కువ ధరలకు అందిస్తున్నామని, ఇప్పటికీ నియోజకవర్గంలో సుమారు 2500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు దాదాపు పూర్తయ్యాయని చెప్పారు. కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు పండుగ వాతావరణంలో అమలవుతున్నాయన్నారు. మహిళలకు మొదటి ప్రాధాన్యం ఇచ్చి ఆర్థిక బలోపేతానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు.అదనపు కలెక్టర్(రెవెన్యూ) వీరారెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులో భాగంగా అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్‌కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కార్యక్రమంలో మదర్‌డైరీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ అయినాల చైతన్యరెడ్డి, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మంగ సత్యనారాయణ, మునిసిపల్ మాజీ చైర్మన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్, నీలం పద్మ, స్థానిక తహసీల్దార్ గణేషనాయక్, ఎంపీడీవో నవీన్‌కుమార్, మునిసిపల్ కమిషనర్ మిర్యాల లింగస్వామి, గుడ్లపల్లి భరత్‌గౌడ్, కళ్లెం శ్రీనివాసగౌడ్, బందారుప భిక్షపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పనులను వేగవంతం చేయాలి

**మోటకొండూరు, నవభూమి:-** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల ను వేగవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అన్నారు. మండలకేంద్రంలో చేపట్టిన ఇళ్ల నిర్మాణ పనులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటి నిర్మాణ పనులు ఎలా సాగుతున్నాయని లబ్ధిదారుల ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అవసరమైన ఇసుక, మట్టి కొరత లేకుండా చూడాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. అనంతరం మండలకేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీచేసి హాజరు పట్టికను పరిశీలించారు. ఉపాధ్యాయురాలు అత్యవసర పరిస్థితుల్లో ఇంటికి వెళితే తప్పనిసరిగా సీఎల్ పెట్టాలి తప్ప మూవ్‌మెంట్ రిజిస్టర్‌లో రాయకుడదని సూచించారు. బా లికల పాఠశాలలో పురుషులు ఉండడం ఏమిటని ప్రశ్నించారు. కంప్యూటర్ అపరేటర్‌ను వెంటనే ఇక్కడి నుంచి వేరే చోటికి పంపించాలని సంబంధిత అధికారులను అదేశించారు. విద్యార్థులకు సెల్‌ఫోన్లు ఇవ్వొద్దని తెలిపారు. వి ద్యార్థుల ఆరోగ్యంపై జాగ్రత్తగా ఉండాలని ఏఎన్ఎంకు సూచించారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. గురుకుల పాఠశాలలోని సౌకర్యాలపై ఆరా తీశారు. ఆయనవెంట తహసీల్దార్ నాగదివ్య, ఎంపీవో చంద్రశేర్, ప్రిన్సిపాల్ జ్యోతి, ఆర్ఐ ఆసిఫ్, బుగ్గ కొముర య్య, భూమండ్ల శ్రీనివాస్, మధు, గౌతమ్, శ్రీశైలం, ఉమేష్ ఉన్నారు.



## గాంధారి మైసమ్మ జాతరలో హెచ్ఐవి క్యాంపు



**రామకృష్ణాపూర్-నవభూమి:** పట్టణ పరిధిలోని గాంధారి మైసమ్మ జాతరలో హెచ్ఐవి ఎయిడ్స్ పై చేతన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన క్యాంపు నిర్వహించారు.ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో జిల్లాలోని 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు అన్ని సబ్ సెంటర్లలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చేతన స్వచ్ఛంద సంస్థ వారు పేర్కొన్నారు.ఈ క్యాంపులో సుమారుగా 96 మందికి పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ క్యాంపులో చేతన స్వచ్ఛంద సంస్థ పిఎం టి సతీష్ , రాజేశ్వరి, అనిత, భాస్కర్,మందమర్రి పిహెచ్ సి డాక్టర్ తేజ రెడ్డి, స్టాఫ్ నర్స్, ఎంఎల్‌హెచ్‌పి ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో కాళికా మాతాకు ఘనంగా బోనాలు

### పోతరాజుల విన్యాసాలు, యువకులు నృత్యాలతో సాగిన బోనాల ఉత్సవం





**మెదక్ నవభూమిప్రతినిధి :** స్వర్ణకారుల ఆరాధ్య దైవం శ్రీమాత కాళికామాతకుమెదక్ పట్టణ స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం బోనాల ఉత్సవం వైభవంగా నిర్వహించారు. ఆషాఢ మాసం నూ పురస్కరించుకొని స్వర్ణ కార సంఘం స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షులు పూనా రవిచారి, పట్టణ అధ్యక్షులు ఏలేశ్వరం బ్రాహ్మ చారి ల ఆద్వర్యం లో, బోనాల కార్యక్రమం నిర్వహించారు. ఈ బోనాల ఉత్సవాలలో పోతరాజుల విన్యాసాలు యువకులు నృత్యాల తో బోనాలు ముందుకు సాగి పెద్దబజార్ , రాందాస్ చౌరస్తా, కొలిగడ్డ మీదుగా ఊరేగిస్తూ కాళికాదేవి ఆలయం లోబోనాలను సమర్పించి తమ మొక్కలు చెల్లించుకున్నారు. ఈ ఉత్సవంలో అర్చకులు బద్ధోజు శివరామ చారి, స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి ఇటిక్యాల వేణు, కోశాధికారి,సరాపు కాశీనాథం, ఆలయ కమిటీ అధ్యక్షులు బ్రాహ్మ చారి చెన్నోజీ మహేష్, నల్లనాగుల రాజు, యువత అధ్యక్షులు మత్తోజు రవి,చెన్నోజీ నరేష్, మైలవరం నవీన్, ప్రతినిధులు లక్ష్మీకంతం,సుంకోజు బ్రాహ్మ చారీ,జెఎల్ శ్రీనివాస్,రాచపల్లి శ్రీనివాస్, చెన్నోజీ చంద్ర మౌళి, పాల్గొన్నారు.

## ఉద్యమకారుడు యాదిరెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చెయ్యాలి

### మలిదశ ఉద్యమకారుడు యాదిరెడ్డికి ఘన నివాళి

### యాదిరెడ్డి త్యాగం ఉద్యమానికి ఊపిరి పోసింది

### ప్రభుత్వం ఉద్యమకారులను గౌరవించాలి

### మొయినాబాద్‌లో యాదిరెడ్డి విగ్రహాన్ని పెట్టాలి



**చేవెళ్ల, జూలై 20, నవభూమి:** తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు మందాడి యాదిరెడ్డి వర్ధంతి సందర్భంగా ఉద్యమకారుల ఫోరం చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ యాలాల మహేశ్వర్ రెడ్డి ఆదివారం యాదిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళి అర్పించి ఆయన త్యాగాన్ని స్మరించుకున్నారు .అనంతరం మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రసాధన మలిదశ ఉద్యమానికి ఢిల్లీ నడిబొడ్డున యాదిరెడ్డి ఆత్మబలిదానం ఉద్యమానికి ఊపిరిపోసిందని కొనియాడారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఇంద్ర ఉద్యమకారులు ఆత్మ బలిదానాలు చేశారని,వారి కుటుంబాలు దయనీయ పరిస్థితిలో ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల త్యాగాల మీద ఏర్పడిన తెలంగాణరాష్ట్రంలో ప్రభుత్వంలో ఉద్యమకారులకు అన్యాయం, అవమానాలు మిగిలా యని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారుల ఆత్మబలిదానాలతోనే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యాదిరెడ్డి త్యాగానికి గుర్తుగా మొయినాబాద్ మండల కేంద్రంలో యాదిరెడ్డి శిలా విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని యాలాల మహేశ్వర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు తగిన గుర్తింపును ఇవ్వాలని కోరారు.



నవభూమి
www.navabhoomi.in
8 | హైదరాబాద్ సోమవారం 21, జులై,2025



## శిథిల భవనంలో అంగనవాడీ కేంద్రం

**భూదానపోచంపల్లి, నవభూమి:-** నిధులు ఉన్నా భవనాలు నిర్మించకపోవడంతో శిథిల భవనంలోలోనే అంగనవాడీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. నిత్యం పిల్లలతో తల్లిదండ్రులు అంగనవాడీ కేంద్రానికి రావాలంటే భయాందోళనకు గురవుతున్నారు. భూదానపోచంపల్లి మండలం రామలింగంపల్లి గ్రామంలో అంగనవాడీ కేంద్రం భవనం నిర్మాణానికి రూ.5లక్షలు ప్రభుత్వం మం జూరు చేసింది. అయినా అసంపూర్తిగా ఉన్న భవనం కేంద్రం నిర్వహణకు భారంగా మారింది. కాంట్రాక్టర్లు ఎవ్వరూ ముందుకు రావడం లేదు. దీంతో భవనం నిర్మాణానికి నోచుకోలేదు. గతంలో ప్రభుత్వం కేటాయించిన నిధులతో పిల్లర్లు వేసి పైన స్లాబ్ వేసి అసంపూర్తిగా వదిలేశారు. దీంతో సొంత భవనం లేకపోవడంతో ప్రభుత్వ పాఠశా లలో తాత్కాలికంగా అంగనవాడీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. అయితే ఆ పాఠశాల భవనం శిథిలావస్థలో ఉంది. భవనంపై కప్పు పెచ్చులూడిపోతున్నాయని, ప్రమాదాల బారిన పడాల్సి వస్తోందని నిర్వాహకురాలు మణెమ్మతోపాటు అంగనవాడీ పి ల్లల తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. భవన నిర్మాణం పూర్తి చేయాలి భూదానపోచంపల్లి మండల పరిధిలోని రామలింగంపల్లి గ్రామంలోని అంగనవాడీ కేంద్రం భవనం అసంపూర్తిగా నిర్మించి చేతులెత్తేశారు. అసంపూర్తిగా ఉన్న భవనాన్ని వెంటనేపూర్తి చేయా లి. శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనంలో నిర్వహిస్తున్న అంగనవాడీ కేంద్రంలోని పిల్లలకు రక్షణ లేకుండా పోయింది. అధికారులు వెంటనే స్పందించి భవన నిర్మాణం పూర్తి చేయాలి.

## ప్రయాణికుల ఇబ్బందిని గుర్తించిన ఆటో డ్రైవర్లు



**చిన్నంబావి జూలై 24 నవభూమి:** చిన్నంబావి మండలంలో చిన్నంబావి నుండి కొప్పునూరు కు వెళ్లే మార్గంలో రైతులు తమ అవసరం కోసం గుంతలు తీయడం జరిగింది పైప్ లైన్ల కోసం కూర్చున్న గుంతలు వర్షాకాలం కాబట్టి మళ్లీ గుంతలు పడటం జరిగింది అధికార పార్టీ నాయకులు ప్రజలు ప్రయాణిస్తున్న బతికి కూడా అధికార పార్టీ నాయకులు మరమ్మతులు చేయడానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఆటో డ్రైవర్ యూనియన్ సభ్యులందరూ కలిసి ఆ గుంతల దగ్గర తమ ఆటో ప్రయాణించే ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు అదేవిధంగా గుంతలు ఉండడం వల్ల ఆటో కూడా దెబ్బతింటుందని గమనించిన డ్రైవర్లు శ్రమదానంతో ఆ గుంతలను ఈరోజు మట్టితో పుడ్చడం జరిగింది ప్రజలు ఆటో డ్రైవర్స్ కు కృతజ్ఞతలు తెలుపుతూ పాలకులు ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని లక్ష్మీపల్లి రోడ్డుకు వెళ్లే మార్గంలో అంతా ఒక అర్ధ కిలోమీటర్ వరకు కంకర తేలడం జరిగింది ఆ మార్గంలో ప్రయాణించే ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు ఇప్పటికైనా పాలకులు గుర్తించి రోడ్డు వేయించలని కోరుతున్న ప్రజలు పాల్గొన్న ఆటో డ్రైవర్లు వెంకటేశ్వర్లు, రాజు, యుగంధర్ యాదవ్ , షర్ఫుదిన్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా దాశరథి శతజయంతి ఉత్సవాలు



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జులై 20** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో ఆదివారం త్రివేణి సాహితి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ తడక యాదగిరి, సీనియర్ ఎడిటర్ జి దయానంద్ హాజరయ్యారు. సందర్భంగా విద్యార్థులు సంబంధించిన సేవాభావం తెలుగు భాష ప్రాముఖ్యత ఫ్రీ అవగాహన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పాండల మహేష్, పట్నం కృష్ణకుమార్, గజ్జల రామకృష్ణ, వనమాల యాదగిరి, దొడ్డమోని భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

## 18నెలల ప్రజాపాలనలో 18 పథకాలు 18 రోజుల్లో ప్రజల్లోకి

**మిర్యాలగూడ నవభూమి జూలై 20:-** మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ప్రజా ప్రభుత్వం గడిచిన 18 నెలల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంగా 18 నెలలు, 18 పథకాలు, 18 రోజులు అనే కార్యక్రమంతో మాడుగులపల్లి, అడవిదేవులపల్లి మండలాల్లోని ప్రతీ గ్రామానికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన 18 నెలల పాలన సమయంలోనే అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందిస్తూ ప్రజాపాలన సాగిస్తున్న దానిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలం అయ్యామని అన్నారు. సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రతీ గ్రామాన గడప గడపకు తీసుకెళ్లి ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాలను ప్రజలకు వివరించాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, నాయకులు పొదిల శ్రీనివాస్, డిసిసి ప్రధాన కార్యదర్శి నాగునాయక్, మాజీ సర్పంచ్ సూర్యానాయక్, గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.










# రంగంలో .. ఎన్జీ కళాశాల ఘనకీర్తి




**నల్లగొండ, నవభూమి:-** పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఆ కళాశాల ఒక వ రం లాటింది. ఈ కళాశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు తమ అదృష్టంగా భావిస్తారు. విద్యా రంగంలోనే ఘన కీర్తిని చాటుతున్న నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల 70వ వసంతంలోకి అడుగిడుతోంది. 1956వ సంవత్సరంలో ప్రారంభమైన ఎన్జీ కళాశాల స్థాపక దినోత్సవాన్ని ఈ నెల 22వ తేదీన నిర్వహించేందుకు, ప్లాటినం వేడుకలను నిర్వహించేందుకు సర్వం సిద్ధమైంది. ఎన్జీ కళాశాలలో డిగ్రీతో పాటు పీజీ కోర్సులు ఉన్నాయి. 27రకాల కోర్సులతో దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధి చెందుతోంది. ఆరు పీజీ కోర్సులతో కొనసాగుతోంది. బీఎస్సీ, బీఏ, బీకాంలతో పాటు బీసీఏ, బీబీఏ వంటి అదనపు కోర్సులు ఉండగా ఆయా విభాగాల్లో మొత్తం 1560 సీట్లు ఉన్నాయి. అదనంగా కోర్సుల్లో మరో 2500మంది వరకు విద్యను అభ్యసిస్తున్నారు. ఎన్జీ కళాశాలకు విశాలమైన క్రీడా మైదానంతో పాటు నూతన తరగతి గదులు, ఆధునాతనమైన ప్రయోగశాలలు, అతిపెద్ద గ్రంథాలయం వంటి సౌకర్యాల ఉన్నా యి. ఈ కళాశాలలో అనుభవజ్ఞులైన ఆధ్యాపకులతో బోధన చేయడంతో ఏటా విద్యార్థులు ఆయా కోర్సుల్లో ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నారు. విద్యార్థులు ఉద్యోగాలు సాధించడంతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకుంటూ ఆయా రంగాల్లో రాణించడానికి వేదికగా మారింది. ఎనఎసఎస, ఎనసీసీ విభాగాలను కూడా నిర్వహిస్తూ విద్యార్థులను సమాజ సేవలో భాగస్వాములను చేయడంలో ఆధ్యాపకుల పాత్ర ఎంతగానో ఉంది. గ్రంథాలయాన్ని పూర్తిగా డిజిటలైజేషన చేయడంతో పాటు సుమారు 60వేలకు పైగా పుస్తకాలను అందుబాటులో ఉంచారు. అకాడమిక్‌తో పాటు పీజీ ఎంట్రన్స, పోటీ పరీక్షలకు సంబంధించి పుస్తకాలు రీడింగ్ హాల్‌లో అందుబాటులో ఉన్నాయి. 1956వ సంవత్సరంలో ఎన్జీ కళాశాల స్థాపన 1956వ సంవత్సరంలో ఆనాటి ముఖ్యమంత్రి బూర్గు ల రామకృష్ణారావు చేతుల మీదుగా బీఏ కోర్సులో 90 మంది విద్యార్థులతో ప్రారంభమై 69 వసంతాలు పూర్తి చేసుకుని 70 వసంతంలోకి అడుగిడి ప్లాటినం వేడుకలకు సిద్ధమవుతోంది. ప్రస్తుతం అన్ని గ్రూపులు, కోర్సు లు కలిపి నాలుగు వేల మందికి పైగా విద్యార్థులు విద్యను అభ్యసించడం విశేషం. ఎన్జీ కళాశాలలో గత 69సంవత్సరాల్లో చదివిన పూర్వ విద్యార్థులు అనేక మంది 183 దేశాలల్లో వివిధ రంగాల్లో పనిచేస్తున్నారు. అఖిల భారత సర్వీసులతో పాటు వివిధ ప్రభుత్వ ఉద్యోగాలలో కూడా ఎంతో మంది రాణిస్తున్నారు. ప్ర స్తుతం ఉన్న పాత భవనం శిథిలావస్థకు చేరి కూలిపో యే దశలో ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వం రూ.36కోట్లు విడుదల చేయడంతో నూతన భవనాన్ని నిర్మించారు. అందులో తరగతుల నిర్వహణ కొనసాగుతోంది. ప్రతిభ చాటిన విద్యార్థులకు బంగారు పతకాలు నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 23 సంవత్సరాలుగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బంగారు పతకాలు ప్రదానం చేస్తున్నారు. కళాశాల పూర్వ ప్రధా న చార్యులు భాస్కర్‌రావు, విద్యార్థుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు జి.లింగయ్య కలిసి ఈ సంవత్సరం సుమారు రూ.10.50లక్షలు కళాశాల కు అందజేయడంతో ఈ విద్యా సంవత్సరం కూడా బం గారు పతకాల కార్యక్రమాన్ని కళాశాల చేపట్టింది. ఈనెల 22న జరిగే ప్లాటినం వేడుకల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు గోల్డ్‌మెడల్ ప్రధానం చేస్తున్నారు. ఇంకా ఎవరైనా ఔత్సాహికులు ఉంటే లక్ష 50వేలు కళాశాలలో డిపాజిట్ చేస్తే వారి పేరు మీద లేదా వారు సూచించిన వారి పేరు మీద ప్రతి ఏటా బంగారు పతకాలను అందజేస్తారు. ఈ మేరకు కళాశా ల తరపున విరాళాలు అందజేయాలని కోరుతున్నారు. అమెరికా పోర్టులాండ్ యూనివర్సిటీలో పూర్వ విద్యార్థులు అమెరికాలోని ఒరేగాన రాష్ట్రంలో ఉన్న అతిపెద్ద పోర్టులాండ్ యూనివర్సిటీలో ఎనజీ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు అనేక మంది పీహెచడీ రీసెర్చ్ స్కాలర్స్‌గా పనిచేస్తూ ఎన్జీ కళాశాల ప్రతిష్ట ను దేశ విదేశాల్లో నిలబెట్టారని చెప్పవచ్చు. పోర్టులాండ్ నగరంలో ఉన్న ప్రముఖ విశ్వవిద్యాలయం ఈ పోర్టులాండ్ స్టేట్ (పీఎసవో) యూనివర్సిటీ ఇం దులో ఎన్జీ కళాశాల పూర్వ విద్యార్థులు రాణిస్తున్నా రు. నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలంగాణ రాష్ట్రంలోనే టాప్ -3 స్థానంలో ఉంది. అడ్మీషన్ల పెరుగుదల విషయంతో పాటు విద్యార్థులు ఉన్నత స్థితికి చేరడం వల్ల కళాశాలకు మంచి స్థానం ఉందని చెప్పవచ్చు. ఈ కళాశాల స్థాపక దినోత్సవానికి ప్రముఖులతో పాటు పూర్వ విద్యార్థులు హాజరు కానున్నారు. ఎనజీ కళాశాల ప్రతిషాత్మకమైనది నేను ఎన్జీ కళాశాల పూర్వ విద్యార్థిని. ఇదే కళాశాలలో డిగ్రీ పూర్తి చేను. ఈ కళాశాలలోనే విద్యాభోదనం చేయ డం నాకు ఆనందంగా ఉంది. ఈ కళాశాల ఎంతో ప్రతిష్టాత్మకమైనది. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బంగారు పతకాలను ప్రదానం చేస్తున్నాం. ఎంతో మంది పూర్వ విద్యార్థులు అత్యున్నత రంగాలకు ఎదిగారు. ప్రస్తుతం అనేక మంది పూర్వ విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉన్నారు. వారందరినీ చూస్తే ఎంతో గర్వంగా ఉంటుంది. కళాశాల ప్లాటినం వేడుకలను విజయవంతం చేయాలి. బి.నాగరాజు, అసిస్టెంట్ ప్రొఫెసర్ మైక్రోబయాలజీ, ఎన్జీ కళాశాల ఎంతో మంది అత్యున్నత స్థానాల్లో ఉన్నారు ఎన్జీ కళాశాలలో చదివిన ఎం తో మంది విద్యార్థులు అత్యున్నత స్థానాలకు ఎదగడం ఎంతో గర్వకారణం. 69సంవత్సరాలు పూర్తి చేసుసుని 70వ వసంతంలోకి అడుగిడుతోంది. ఈ కళాశాలలో చదివిన విద్యార్థులు అమెరికాలోని పోర్ట్‌లాండ్ యూనివర్సిటీలో రీసెర్చ్ స్కాలర్స్‌గా రా ణిస్తున్నారు. అది ఎంతో సంతోషించదగ్గ విషయం. ఈకళాశాల తెలంగాణలోనే టాప్-3స్థానంలో ఉంది. టి.రవికుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ కెమిస్ట్రీ, ఎన్జీ కళాశాల 183 దేశాల్లో రాణించడం సంతోషదాయకం నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివిన అనేక మంది పూర్వ విద్యార్థులు 183 దేశా ల్లో వివిధ రంగాలల్లో పనిచేయడం సంతోషాన్ని ఇస్తోంది. అఖిల భారత సర్వీసుతో పాటు వివిధ ప్రభుత్వ ఉద్యోగాల్లో రాణిస్తున్నారు. ఎన్జీ కళాశాల స్థాపన దినోత్సవాన్ని ఈ నెల 22న నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యా యి. స్థాపక దినోత్సవంలో బంగారు పతకాల ప్రదానోత్సవానికి ఎంజీయూ ఉపకులపతి అల్తాఫ్ ఖాజా హుస్సేనతో పాటు పలువురు హాజరవుతున్నారు. కార్యక్రమాన్ని విద్యార్థులు విజయవంతం చేయాలి.

# ఉపాధ్యాయుల తాత్కాలిక సర్దుబాటు షురూ

**భువనగిరి నవభూమి:-** ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ జిల్లాలోమొదలైంది. ఉపాధ్యాయులున్న చోట విద్యార్థులు లేక, విద్యార్థులు ఉన్న చో ట ఉపాధ్యాయులు లేక ప్రభుత్వ విద్య మిథ్యలా మారింది. దీం తో ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుంచి ఉపాధ్యాయుల ఖాళీలు, పాఠశాలల వారీగా సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత లేకుండా చూస్తోంది. ఇందులో భాగంగా ఉపాధ్యాయుల తా త్కాలిక సర్దుబాటు ప్రక్రియను జిల్లా విద్యాశాఖ ప్రారంభించింది. జిల్లాలో తొలుత ఉన్నత పాఠశాలలు, అనంతరం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో సర్దుబాటు ప్రక్రియను చేపట్టాలని నిర్ణయించా రు. అయితే ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయుల సర్దుబాటు డీఈవో కార్యాలయం పరిధిలో కొనసాగుతుంది. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల సర్దుబాటు జాబితాను ఆయా మండలాల ఎంఈవోలు సిద్ధం చేయాల్సి ఉంటుంది. ఈ మేర కు ఉన్నత పాఠశాలల్లో సర్దుబాటుకు సుమారు 40మంది ఉపాధ్యాయులతో జాబితా సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. అయితే ప్రభుత్వం ఇటీవల చేసిన పదోన్నతుల ప్రకటన కార్యరూపం దాలి స్తే సర్దుబాటు జాబితా పెరిగే అవకాశాలుంటాయని తెలుస్తుంది. హైస్కూళ్ల ఉపాధ్యాయుల సర్దుబాటు పూర్తికాగానే మిగతా పాఠశాలలకు చెందిన సుమారు 150మందికి పైగా ఉపాధ్యాయులు సర్దుబాటు ప్రక్రియను ఎంఈవోల జాబితాల ఆధారంగా చేపట్టనున్నారు. అయితే ప్రతీనెల ఉండే ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణలతో అయ్యే ఖాళీల భర్తీకి, సిలబస్ పూర్తికి ఏడాది పొడవునా తాత్కాలిక సర్దుబాటు ప్రక్రియ కొనసాగుతుందని అధికారుల అంటున్నారు. జిల్లాలో ఇలా.. జిల్లాలో గత విద్యా సంవత్సరంతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల సంఖ్య పెరిగినట్టు అధికారులు పేర్కొంటున్నారు. 2025-2026 విద్యా సంవత్సరానికి ఇప్పటివరకు మొదటి తరగతిలో 2,822 మంది, రెండు నుంచి పదో తరగతి వరకు 2,976 మంది మొత్తంగా 5,798 మంది విద్యార్థులు చేరారు. అయితే ప్రభుత్వ యాజమాన్య ఆశ్రమ, గురుకుల పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ మేర కు జిల్లాలో 754 ప్రభుత్వ, ప్రభుత్వ యా జమాన్య గురుకుల తదితర పాఠశాలల్లో 48,217 మంది, 159 ప్రైవేట్ పాఠశాలల్లో, 51, 517 మంది మొత్తంగా 913 పాఠశాలల్లో 99,734 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. పారదర్శకంగా నిర్వహించాలంటున్న ఉపాధ్యాయులు సర్దుబాటు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ఉపాధ్యాయులు అంటున్నారు. అధికారులు ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా వాస్తవ పరిస్థితులు ఆధారంగానే సర్దుబాటు ను చేపడితేనే విద్యార్థులకు అన్ని పాఠ్యాంశాల బోధన అందుబాటులోకి వస్తుందని, లేదంటే విద్యాశాఖ అపవాదులకు గురికావాల్సి వస్తోందని అంటున్నారు. అయితే కొంత మంది ఉపాధ్యాయులు తమకు అణువుగా ఉండే పాఠశాలకు సర్దుబాటులో వెళ్లేందుకు తమకున్న పరిచయాల ఆధారంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులతో జిల్లా అధికారులకు సిఫార్సు లేఖలు ఇప్పిస్తూ, ఫోన్లు చే యిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈక్రమం లో కొంతమంది ఉపాధ్యాయులు తప్పుడు సమాచారాన్ని జొప్పిస్తున్నట్లు ప్రచారమవుతోంది. పారదర్శకంగా సర్దుబాటు : కె.సత్యనారాయణ, జిల్లా విద్యాశాఖ అధికారి విద్యార్థులకు సమగ్ర పాఠ్యాంశాల బోధన లక్ష్యంగా ఉపాధ్యాయుల తాత్కాలిక సర్దుబాటు పారదర్శకంగా నిర్వహిస్తాం. సిఫార్సులను పరిగణలోకి తీసుకోం. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు ఎలాంటి అపోహలకు గురికావద్దు. ఇందుకోసం పాఠశాలల వారీగా వివరాలు సేకరిస్తున్నాము.



## దున్నపోతులగండి ఎత్తిపోతలను సత్వరం పూర్తి చేయాలి

### ఇంజనీర్లకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆదేశం









**మిర్యాలగూడ నవభూమి జూలై 20:-** మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలోని అడవి దేవులపల్లి మండల శివారులోని దున్నపోతుల గండి ఎత్తిపోతల పథకం పనులను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఇరిగేషన్ అధికారులతో కలిసి ఆదివారం పరిశీలించారు. పథకం పనులపై ఆరా తీశారు. పథకం పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు చివరి భూములు సుమారు 12,236 ఎకరాలకు సాగు నీరు అందించే లక్ష్యంగా పథకం ప్రారంభించామని, ఆలస్యం చేయకుండా పూర్తి చేసి రైతులకు అందించాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట నీటిపారుదల శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్ లున్నారు.

## బంగారు మైసమ్మ, నల్లపోశమ్మ ఆలయాల్లో బోనం సమర్పించిన కందాడ త్రినేత్రి



**హైదరాబాద్ 20, జూలై (నవభూమి):** బోనాల మహోత్సవాన్ని పురస్కరించుకుని మగళహాట్ ప్రాంతంలోని బంగారు మైసమ్మ మరియు నల్లపోశమ్మ ఆలయాల్లో బోనం సమర్పణ ఘనంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర సందర్భంలో కందడా నరేందర్ గౌడ్ %-% కందడా రేణుక గౌడ్ దంపతుల కుమార్తె కందడా త్రినేత్రి, కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో అమ్మవార్లకు బోనం సమర్పించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, శాంతి, సౌఖ్యాలు కలగాలని వారు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మగళహాట్ స్థానిక భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని పూజా కార్యక్రమాలను మరింత వైభవంగా నిర్వహించారు.

## బ్రెయిన్ స్ట్రోక్ గురించి మీకు ఈ విషయాలు తెలుసా

**హైదరాబాద్ నవభూమి:-** ప్రస్తుత పరిస్థితుల్లో బ్రెయిన్ స్ట్రోక్ అనేది చాలా తీవ్రమైన అనారోగ్య సమస్యగా పరిణమించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ప్రతి నలుగురిలో ఒక్కరు తమ జీవితకాలంలో స్ట్రోక్ బారిన పడుతున్నారు. సకాలంలో గుర్తించి, చికిత్స చేయడం ద్వారా స్ట్రోక్‌ను నివారించవచ్చు. అయితే, దీనిపై ప్రజలకు అవగాహన లేకపోవడంతో.. అనేక మంది బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై ప్రాణాలు సైతం కోల్పోతున్నారు. ఈ నేపథ్యంలో ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్.. బ్రెయిన్ స్ట్రోక్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ వైద్యులు.. సుభాష్ కౌల్, పి. విజయ, జీ విజయ, సలీల్ ఉప్పల్ మాట్లాడుతూ.. బ్రెయిన్ స్ట్రోక్ రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. బ్రెయిన్ స్ట్రోక్ లక్షణాలను ఎలా గుర్తించాలి.. ఒకవేళ స్ట్రోక్ వస్తే ఎలాంటి చర్యలు తీసుకోవాలని అనే కీలక వివరాలను తెలిపారు. బ్రెయిన్ స్ట్రోక్ అంటే ఏమిటి? మెదడుకు రక్త సరఫరా అకస్మాత్తుగా ఆగిపోయినా లేక మెదడులోని రక్త నాళం పగిలిపోయినా బ్రెయిన్ స్ట్రోక్ వస్తుంది. దీనివల్ల మెదడు కణాలు మరణించి, శాశ్వత వైకల్యం లేదా మరణం సంభవించవచ్చు.

